

..2వ పేజీలో

## జన సంక్షేమమేజగనన్న ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జనవరి : 28 ఆదివారం సంపుటి : 28 సంచిక : 22


# అట్టహాసంగా జయహెూ బీసీ సదస్సు

- బ్రహ్మరథం పట్టిన బీసీలు
- పసుపు మయమైన దోర్నాల







అగ్ని న్యూస్, దోర్నాల: దోర్నాల పట్టణంలో నిర్వహించిన జయహెూ బీసీ కార్యక్రమానికి భారీగా బీసీలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.బీసీ సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఒంగోలు పార్ల మెంట్ టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ, యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, రాష్ట్ర కార్యదర్శి  కొండేపి నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ ..2వ పేజీలో

## ప్రాజెక్టు పాదయాత్ర పై

### కాశీనాథ్ తో కందుల భేరీ



అగ్ని న్యూస్, మార్కాపురం:  జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయంలో శనివారం జనసేన ఇన్చార్జి కాశీనాథ్ తో, మార్కాపురం టీడీపీ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి సమావేశమయ్యారు.వెలిగొండ ప్రాజెక్ట్, మార్కాపురం ప్రత్యేక జిల్లా కోసం పాదయాత్ర గురించి ఈ సమావేశంలో చర్చించారు.పాదయాత్ర రూట్ మ్యాప్ గురించి చర్చించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, తాళ్ళపల్లి సత్యనారాయణ, మౌలాలి, ఆలంపల్లి శ్రీనివాస్, గఫార్, ఖాన్, జనసేన నాయకులు సురేష్, శ్రీను పాల్గొన్నారు.




## రహదారి భద్రత పై అవగాహన అవసరం - ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం: జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా మార్కాపురంలో పోలీస్ స్టేషన్ వద్ద నుంచి రహదారి భద్రతా – మనందరి బాధ్యతఅనే కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి మాట్లాడుతూ రహదారి భద్రత పై అవగాహన అవసరం అన్నారు.వాహనాలు నడిపే వారు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళికృష్ణ, ఆర్టీఓ నాయక్, శిక్షణ డిఎస్పీ శహబాజ్, సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, ఎంవిఐ మాధవరావు, ఎస్సై వెంకటేశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి ని కలిసిన ఎర్రగొండపాలెం ఇంచార్జి తాటిపర్తి



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం శాసనసభ్యులు కె.పి నాగార్జున రెడ్డిని, వైసీపీ వైపాలెం ఇన్చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో సన్మానించారు. అనంతరం పెద్దాయనను పరామర్శించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ జడ్పిటిసి దుగ్గెంపూడి వెంకట రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, డి ఆర్ యు సి సి మెంబర్ యం ఎన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## జన సంక్షేమమేజగనన్న ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం: వై యస్ ఆర్ ఆసరా 4వ విడత సంబరాలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు కెపి.నాగార్జున రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ హాజరయ్యారు.ముందుగా గడియార స్తంభం వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, ఘన నివాళి అర్పించారు. అనంతరం డ్వాక్రా బజార్ నందు నిర్వహిస్తున్న సంబరాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని థాంక్యూ సిఎం సర్ అని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్లు ఇస్మాయిల్,అంజమ్మ శ్రీనివాస్,కమిషనర్ రవీంద్ర, డియల్డీఓ సాయి కుమార్,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,ఇంఛార్జి లు,ముఖ్య నాయకులు,పాల్గొన్నారు.ఈ కార్యక్రమము మెప్మా టియల్ యఫ్ అధ్యక్షురాలు దొడ్డా భాగ్యం,మేనేజర్ ఎలిషా, మెప్మా సిబ్బంది ఆధ్వర్యములో నిర్వహించారు.

## అట్టహాసంగా జయహో బీసీ సదస్సు

బీసీ సెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య, రాష్ట్ర వాల్మీకి సమితి సభ్యులు నల్లబోతుల రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ, ఎరిక్షన్ బాబు లు మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీ లకు ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రతి ఒక్కరికి అన్యాయమే జరిగిందని తెలిపారు. చంద్రబాబు హయాంలోనే బీసీలకు న్యాయం చేకూరిందని తెలిపారు. బీసీలందరు చంద్రబాబు వెంటే ఉన్నారని, అందరూ ఏకమై చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయాలని కోరారు కార్యక్రమంలో బీసీ నాయకులు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.ముందుగా నిర్వహించిన ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.దీంతో దోర్నాల వీధులన్నీ పసుపు మయంగా మారాయి. బీసీ సదస్సు విజయవంతం కావడంతో టీడీపీ వర్గాల్లో కొత్త ఉత్సాహం వచ్చింది.

## వైయస్ షర్మిలతో ఏపీలో కాంగ్రెస్ కు పూర్వ వైభవం



అగ్ని న్యూస్, మార్కాపురం: వైయస్ షర్మిలతో ఏపీలో కాంగ్రెస్ కు పూర్వ వైభవం వస్తుంది అని నియోజకవర్గ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్ తెలిపారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కష్టపడి పని చేద్దామని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించు కుందామని ఆయన పిలుపునిచ్చారు. ఒంగోలులో జరిగే వైయస్ షర్మిల బహిరంగ సభకు మార్కాపురం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు భారీ వాహనాల్లో ర్యాలీగా తరలి వెళ్ళారు.షర్మిల బహిరంగ సభకు తరలి వెళ్లిన వారిలో అబ్దుల్ సలార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ నసరుద్దీన్, ధర్నాసి సుబ్బారావు, బాబు ,కొత్తపులి వెంకటేశ్వర రెడ్డి, గాలి వెంకటరామిరెడ్డి, బడే సాహెబ్, ఒగ్గు రామిరెడ్డి, శీలం రామకృష్ణారెడ్డి, ముల్లా బాజీ, నూతలపాటి దేవరాజు ఉన్నారు.

## ధ్వజస్తంభ ఊరేగింపు కార్యక్రమం జయప్రదం చేయాలి



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: ప్రముఖ శైవ క్షేత్రము త్రిపురాంతక మహా క్షేత్రం నందు వెలసిన శ్రీత్రిపురాంబ సమేత శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి వారి దేవస్థానం నందు ఆదివారం నూతన ధ్వజస్తంభం ఏర్పాటు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈఓ ఈదుల చెన్నకేశవ రెడ్డి తెలిపారు.ఆదివారం రోజున ఉదయం ఏడు గంటలకి త్రిపురాంతకం గ్రామానికి ధ్వజస్తంభం గ్రామోత్సవంగా తీసుకురావడం జరుగుతుందని. వినుకొండ రోడ్ లో ఉన్నటువంటి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గర నుంచి దేవాలయం వరకు ఊరేగింపు కార్యక్రమం జరుగునని భక్తులందరూ ఉదయం 7:00 కల్లా హాజరవాలని తెలిపారు.

## బీసీ ఉద్యోగుల సమావేశం విజయవంతం చేయాలి



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో జరిగిన బీసీ ఉద్యోగుల సమావేశానికి ఆలయ అధ్యక్షులు ఓ వెంకటయ్య అధ్యక్షత వహించారు. ఈనెల 28 న ఆదివారం జరగబోయే సమావేశంకు గిద్దలూరు నియోజక వర్గంలోని బీసీ ఉద్యోగులంతా హాజరుకావాలని కోరారు. బీసీ లందరూ ఐకమత్యంగా ఉండి బహుజనుల వాదాన్ని బలపర చాలని అన్నారు. హాజరైన ఉద్యోగులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ తెలియజేస్తూ బీసీ వాదానికి సహకరిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పిచ్చయ్య, చల్లా రమేష్, అ శ్వని కుమార్, బాల రంగయ్య వెంకటేశ్వర్లు , బాల గురవయ్య శివప్రసాద్, శివకుమార్, బాల గురవయ్య, జంగాల బాలయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## డిమాండ్లను తీర్చాలని వైకెపి వివోఏల ఆందోళన



అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక మండల ప్రజా పరిషత్ కా ర్యాలయం వద్ద శనివారం డి ఆర్ డి ఏ వై కే పి మండల పరి ధిలోని వివోఏలు ఆందోళన చేసి తమ న్యాయమైన డిమాండ్ల ను ప్రభుత్వం తీర్చాలని నినాదాలు చేశారు. అనంతరం మండ ల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీవో ఎంపీడీవో తోట చందన ను కలిసి తమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజే యాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా వివో ఏ లు మాట్లాడుతూ ఈ నెల 30, 31 తేదీలలో విజయ వాడలో జరగబోయే రాష్ట్రస్థాయి వివో ఎల ధర్నా,వంట వార్పు కార్యక్రమానికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. వివో ఎ ల మూడు సంవత్సరాల కాలపరిమితి సర్కులర్ రద్దు చే యాలని కోరారు. హెచ్ఆర్ పాలసీని అమలు చేసి గ్రూప్ ఇన స్యూరెన్స్ ను వర్తింపజేయాలని కోరారు. వీటితోపాటు వివో ఏల సంఘం చేసిన పది డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ నాయకులు డీకే ఎం రఫీ, రూబెన్, వివో ఏలు రంజాన్ బి, కాశింబి, జ్యోతి సరళ, శైలజ, దివ్య లతో పాటు మండలంలోని వివిధ గ్రామ సంఘాల వివోఏలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంటింటికీ చేరేలా అధికారులు చొరవ చూపాలి




అగ్ని న్యూస్,మార్కాపురం: కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని అధికారులు చొరవ చూపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మార్కాపురం నాయుడు వీధిలో జరిగిన వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలందరూ కూడా కేంద్ర ప్ర భుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెంది తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు మాట్లాడుతూ కేంద్రం పేద ప్రజల సంక్షేమం కోసం కృ షి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఉజ్వల పథకం కింద మంజూరైన గ్యాస్ కనెక్షన్లు,ఆయుష్మాన్ భారత్ కా ర్డులను బిజెపి నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రా హుల్, విద్యాధికారి రాందాస్ నాయక్, హౌసింగ్ ఏఈ చందు, సిడిపిఓ, భారతీయ జనతా పార్టీ నాయకులు శాసనాల సరోజినీ,రామచంద్ర, మద్దెల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఛలో వెలిగొండ ప్రాజెక్ట్ గోడ పత్రిక ఆవిష్కరణ



అగ్ని న్యూస్,మార్కాపురం: మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ మార్కాపు రం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఛలో వెలిగొండ ప్రాజెక్ట్ గోడ పత్రికను జనసేన పార్టీ పి ఏ సీ ఛైర్మెన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, ప్రకాశం జిల్లా ప్రోగ్రామ్ కమిటీ కో-ఆర్డినేటర్ వీరిశెట్టి శ్రీనివాసులు, జనసేన నాయకులు యాదగిరి శివ కుమార్ నాయుడు, చాబోలు ఫణీంద్ర, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# విద్యుత్ షాక్ తో రైతు మృతి



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండలంలోని మిట్టపాలెంలో శని వారం సాయంత్రం విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందాడు. స్థా నికుల వివరాల ప్రకారం..మిట్టపాలెంకు చెందిన నక్క మల్లయ్య (65) తన పొలానికి వెళ్ళిన సమయంలో పొలంలో ఉన్న స్తంభ ం షార్టేజ్ రావడం వల్ల అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

# గుండ్లమోటు ను సందర్శించిన రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు



అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలంలోని గుండ్లమోటు డ్యాముకి తెలుగు గంగా కెనాల్ ( నంద్యాల జిల్లా గాజులపల్లె ) ను కలప డం వలన ఇక్కడ గిద్దలూరు పట్టణం, మండలంలోని 14 గ్రా మాలకు సాగునీరు, తాగునీరు ఇబ్బందులు లేకుండా ఉంటుం దని బీజేపీ నాయకులు తెలిపారు.దీనివలన 1500 ఎకరాలకు సాగునీరు అందుతుంది అని జిల్లా కిసాన్ మోర్చా ఇన్చార్జి పిడ తల రమేష్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు పట్టణంలో సగిలేరుకు వర్షములు వచ్చినప్పుడు నీరు ఆగడానికి చెక్ డాములు నిర్మించ డం వలన గిద్దలూరు పట్టణ ప్రజలకు ఇబ్బందులు ఉండవు జ ల శక్తి మంత్రికి గిద్దలూరు బిజెపి నాయకులు పిడతల రమేష్ ⁻ ఒడ్డి వినతి పత్రము అందజేసారు.గత కొంతకాలంగా ప్రాజెక్టు తూములకు తూట్లు పడడం వలన నీరు ఉన్నప్పుడు వృధాగా పో తున్నాయని కావున తూముల గుండా నీరు రాకుండా ఏర్పాటు చేయవలసినదిగా వారు కోరారు.ఈ గుండ్ల మోటు ప్రాజెక్టు భా రతీయ జనతా పార్టీ బృందము పరిశీలించడం జరిగినది.రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు, నంద్యాల కిసాన్ మోర్చా ఇన్చార్జి పిడతల రమేష్ రెడ్డి, గిద్దలూరు రూరల్ అధ్యక్షుడు కాకనురు తిరుపాల రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ కిసాన్ మో ర్చా అధ్యక్షుడు శీలం అంకిరెడ్డి,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్య దర్శి మట్టమల్ల పుల్లయ్య , జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్య దర్శి దూదేకుల బాదుల్లాలు పాల్గొని పరిశీలించారు.

# అందరూ కలిసి కట్టుగా పనిచేసి పార్టీని అధికారంలోకి తేవాలి - కందుల



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: అందరూ కలిసి కట్టుగా పనిచేసి పార్టీని అధికారంలోకి తేవాలనిమార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తెలిపారు. మండలంలో రేగుమానిపల్లి గ్రామ పంచాయతీ, ఎదుర్రాళ్లపాడు గ్రామ పంచాయతీ, తువ్వపాడు గ్రామ పంచాయతీ లోని బూత్ కమిటీ సభ్యులతో సమావేశ మయ్యారు.ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ బూత్ కమిటీలు ప్రతి ఇంటిని సందర్శించాలని రాబో యే ఎన్నికలకు వచ్చే రెండు నెలలు చాలా కీలకమని ప్రతి ఒక్కరూ తమ శక్తి మేర పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోరపోయిన బాబురావు,జవ్వాజి భాషాపతి, రామలింగయ్య ,మండల తెలుగుదేశం నాయకులు ఆయా బూత్ కమిటీ సభ్యులు, గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# 29 వ వార్డులో భవిష్యత్ కు గ్యారంటీ



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వా రి సతీమణి కందుల వసంతమ్మ , పోల్ మానేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి మార్కాపురం పట్ట ణంలోని 29 వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి ,యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు మహిళలు, 29 వ వార్డ్ తెలుగు మహిళలు , పట్టణ తెలుగుదేశం నాయకులు, పట్టణ అధ్యక్షులు మౌలాలి, మాలపాటి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శీను తదితరులు పాల్గొన్నారు.

## షర్మిలని మర్యాద పూర్వకంగా కలిసిన

# చిలక అనిల్ కుమార్





అగ్ని న్యూస్, ఒంగోలు: ఒంగోలులో ఏ పి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమీక్షా సమావేశానికి హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలని కలవడానికి చిలక అనిల్ కుమార్ బారీ వాహన శ్రేణితో బయలుదేరి ఒంగోలు వెళ్ళారు.కమ ఈ సందర్భంగా డాక్టర్ చిలక అనిల్ కుమార్, పార్టీ అధ్యక్షురాలు షర్మిలని కలిసి పుష్పగుచ్చం అందజేశారు.



# కళ్లం సుబ్బారెడ్డి ని పరామర్శించిన కందుల

అగ్ని న్యూస్, కొనకనమిట్ల: వైకాపా నాయకుల చేతుల్లో దాడికి గురైన జిల్లా బీజేవైఎం జనరల్ సెక్రెటరీ కల్లం సుబ్బారెడ్డి ని మార్కాపురం టిడిపి ఇన్చార్జ్ కందుల నారాయణ రెడ్డి పరామర్శించారు.సుబ్బారెడ్డి స్వగ్రామానికి శనివారం వెళ్లి ,దాడి ఎలా జరిగింది అందుకు గల కారణాలు వంటి వివరాలు తెలుసుకున్నారు. దాడి చేసిన వాడికి ఉన్న బ్యాక్ గ్రౌండ్ ఏంటి తదితర అంశాలను సుబ్బారెడ్డి ద్వారా వాళ్ళ బంధువుల ద్వారా పూర్తిగా తెలుసుకొని ఈ అరాచక ప్రభుత్వంలో ఎంతోమంది మీద దాడులు చేశారు.కానీ ప్రభుత్వం మారితే మనం ఏంటో కూడా చూపిద్దాం ముల్లును ముల్లుతోనే తీయాలి అంటూ సుబ్బారెడ్డిని ఓదార్చి నువ్వు బలమైన నాయకుడిగా ఎదగటానికి ఇది నీ గుండెల మీద తగిలిన ఎదురు రాయి లాంటిదని పేర్కొన్నారు.ఇలాంటి ఎన్నో ఎదురు దెబ్బలు జీవితంలో చూడాల్సి వస్తుంది ప్రజా జీవితంలో ఇలాంటి జరగటం షరా మామూలే, మేమందరం మీకు తోడుగా ఉంటాం ప్రజాక్షేత్రంలో ఎన్నటికీ వెనక్కి తగ్గొద్దు అంటూ మాజీ ఎమ్మెల్యే నారాయణ రెడ్డి ఈ సందర్భంగా సుబ్బారెడ్డిని ఉద్దేశించి తెలిపారు.నారాయణ రెడ్డి వెంట మండల టిడిపి అధ్యక్షులు మోరబోయిన బాబురావు, తదితర ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కమనీయంగా చెన్నకేశవ స్వామి



# శాంతి కళ్యాణం



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామివారి శనివారపు శాంతి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు స్వామివారి ఉత్సవ మూర్తులను నేత్రపర్వంగా అలంకరించారు. ఉభయదారులు గా మోదాల రవికుమార్, వూటుకూరి మల్లికార్జున,సకల కృష్ణారావు,చెన్నారెడ్డి లు సతీసమేతంగా వ్యవహరించారు

# రాయవరం లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి మార్కాపురం మండలం లోని రాయవరం స్టేషన్ గ్రామం లో శనివారం భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి అరాచకాలను వివరిస్తూ సైకో ప్రభుత్వం పోవాలి సైకిల్ ప్రభుత్వం రావాలని 2024 సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా కందుల నారాయణరెడ్డిని న గెలిపించాలని గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి,నాయకులు, గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.











Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)